తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
శుక్రవారం, అక్టోబర్ 31, 2025 | సంపుటి-1 సంచిక-318 పేజీలు-10






# విద్యుత్ శాఖలో అవినీతి జలగలు !

## పైసలివ్వనిదే ఫైల్ కదలదు

- ప్రతి పనికి రేటు నిర్ణయం
- అటెండర్ నుంచి ఆఫీసర్ వరకూ ఇదే తంతు
- ఆగచాట్లు పడుతున్న రైతులు, వినియోగదారులు, కాంట్రాక్టర్లు

**- మెదక్ ప్రతినిధి, అక్టోబర్ 30(సిరిన్యూస్):**

విద్యుత్ శాఖలో అవినీతి రాజ్యమేలుతోంది.. ప్రతి పనికీ ఒక రేటు నిర్ణయిస్తారు. పైసలు ఇవ్వనిదే ఫైలు కదపరు. అటెండర్ నుంచి ఆఫీసర్ స్థాయి వరకు అందరికీ చేతులు తడపాల్సిందే.. ఏ ఒక్కరికి ముడుపులు అందకపోయినా కథ మళ్లీ మొదటికి వచ్చే అవకాశం ఉంది. అడిగినంత ఇవ్వకపోతే ఏవో కారణాలు చెప్పి కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిప్పుతున్నారని కాంట్రాక్టర్లు, రైతులు, వినియోగదారులు ఆరోపిస్తున్నారు. అవినీతి ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లకపోవడంతో వారు ఆడిందే ఆటగా సాగిపోతోంది. రూ.50 వేల కాంట్రాక్టు పని పూర్తి చేయడానికి సుమారు రూ.30 వేల కమిషన్ల రూపంలో విద్యుత్ శాఖ కార్యాలయంలో పంచాల్సి వస్తుందని, రైతులు, విద్యుత్ కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా విద్యుత్ కార్యాలయాల్లో ఇదే పరిస్థితి నెలకొంది...



వివరాలు 3లో

# ఏసీబీకి చిక్కిన ట్రాన్స్‌కో డీఈ

- రైతు నుంచి రూ 21వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వైనం
- మెదక్, మెహిదీపట్నం ఇండ్లలో సోదాలు



**- మెదక్ ప్రతినిధి, అక్టోబర్ 30(సిరిన్యూస్):**

మెదక్ ట్రాన్స్ కో డీఈ షేక్ చాంద్ షరీఫ్ పాషా రైతు వద్ద లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. ఏసీబి డీఎస్పి సుదర్శన్ తన సిబ్బందితో కలిసి గురువారం ట్రాన్స్ కో డీఈ కార్యాలయంలో రూ.21 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబి అధికారులు పట్టుకున్నారు. మెదక్ లో అద్దెకు ఉంటున్న ఇంట్లో, మెహది పట్నం లోని అతని సొంత ఇంట్లోనూ సోదాలు కొనసాగుతున్నాయి. మెదక్ జిల్లా పాపన్నపేట మండలం సీతానగర్ గ్రామానికి చెందిన పాపన్న గారి భాస్కర్ అనే రైతు తన పోల్ట్రీ ఫాం కు సంబంధించి 25 కేవి ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయడం కోసమని డబ్బులు డిమాండ్ చేస్తుండటంతో బాధితుడు భాస్కర్ ఏసీబి అధికారులను ఆశ్రయించారు.

# రైతులకు అధికారులు అండగా ఉండండి



- తడిసిన ధాన్యాన్ని పరాబాయిల్డ్ కు తరలించాలి
- ధాన్యం కొనుగోలులో ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- జిల్లాలో ఇప్పటివరకు 10,530 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

8

## బీరంగూడ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానం

- శ్రీశైల మహాక్షేత్రానికి సమానమైన ఆధ్యాత్మిక గుట్ట
- చారిత్రక విశిష్టతతో మెరిసే పుణ్యక్షేత్రం
- ఆరవ శతాబ్దం ఏళ్లనాటి చరిత్ర కలిగిన అతి పురాతన దేవాలయం
- కొలిచే భక్తులకు కొంగుబంగారమై కోరికలు తీర్చే తండ్రి మహాశివుడు, తల్లి భ్రమరాంబికా దేవి కొలువైన క్షేత్రం.

2



# మొంథా తుపాన్‌తో రైతులకు నష్టాలు

10

- వర్షాలకు మొలకెత్తిన వరి ధాన్యం
- తీవ్ర ఆందోళన చెందుతున్న రైతులు





# బీరంగూడ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానం

■ శ్రీశైల మహాక్షేత్రానికి సమానమైన ఆధ్యాత్మిక గుట్ట

- చారిత్రక విశిష్టతతో మెరిసే పుణ్యక్షేత్రం
- ఆరవ శతాబ్దం ఏళ్లనాటి చరిత్ర కలిగిన అతి పురాతన దేవాలయం
- కొలిచే భక్తులకు కొంగుబంగారమై కోరికలు తీర్చే తండ్రి మహాశివుడు, తల్లి భ్రమరాంబికా దేవి కొలువైన క్షేత్రం.



**అమీన్ పూర్, అక్టోబర్ 30 (సిరిన్యూస్) :**అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధి బీరంగూడ శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి ఆలయం హైదరాబాద్ కు అతి సమీపంలో విశాలమైన ప్రదేశంలో ఉన్న అతి పురాతనమైన, విశిష్టమైన, ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఈ శివాలయం, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉన్న ఈ శివాలయం ప్రతి సోమవారం, శివరాత్రి పర్వదినాల్లో మరియు కార్తీక మాసం నెల రోజులపాటు భక్తులతో కిటకిటలాడుతూ ఉంటుంది. శివుడు ఓంకార స్వరూపం. ఆయన భక్త సులభుడు, భక్తుల సంకల్పాలను నెరవేర్చే కల్పవృక్షం. ఆ పరమేశ్వరుడు నిర్గుణ నిరాకార స్వరూపంలో భక్తుల జ్ఞానోదయం కోసం ఈ బీరంగూడ గుట్టపై మల్లికార్జున స్వామిగా అవతరించారని పురాణాలు చెబుతున్నాయి, ఈ ఆలయం సన్నిధిలోనే వినాయకుని ఆలయం, వల్లి సమేత సుబ్రహ్మణ్యేశ్వర ఆలయం, నవగ్రహాల ఆలయం, మరియు ఆంజనేయస్వామి ఆలయాలు కూడా కొలువై ఉన్నాయి, ఇక్కడి శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానం శ్రీశైల మహాక్షేత్రానికి సమానమైన పవిత్ర క్షేత్రంగా భావించబడుతుంది. ఈ దేవాలయ చరిత్ర సుమారు 6వ శతాబ్దం కాలానికి చెందినదని శాస్త్రవేత్తలు విశ్వసిస్తున్నారు.




### చారిత్రక ప్రాధాన్యం :

బాదామి చాళుక్యులు, రాష్ట్రకూటులు, కల్యాణి చాళుక్యులు మరియు కాకతీయుల పాలనలో ఈ ప్రాంతం ఒక మహా పుణ్యభూమిగా వర్ధిల్లింది. శిలా శాసనాలు, పురావస్తు ఆధారాలు ఈ ఆలయం ఆ యుగాల నాటి నిర్మాణ కళను ప్రతిబింబిస్తున్నాయి.





భృగు మహర్షి ఈ గుట్టపైన దీర్ఘకాలం తపస్సు చేసినట్లు పురాణాలు చెబుతున్నాయి. ఆయన తపోభూమిగ ఉన్న ఈ ప్రదేశం సహజ సౌందర్యంతో, ఆధ్యా త్మిక ప్రశాంతతతో నిండివుంది. భక్తులు ఇప్పటికీ ఈ గుట్టను "తపోభూమి" అని కూడ పిలుస్తారు.

### చాణిక్యుల కాలపు ఆధారాలు :

చాళుక్యుల పాలనలో బిజ్జల వంశానికి చెందిన జైన రాజు ఇమ్మడి జయసింహుడు (క్రీ.శ. 1015-1042) ఈ ప్రాంతంలో తన నివాసాన్ని పొట్టలకేరిలో (ప్రస్తుత పటాన్ చేరు పట్టణం) ఏర్పాటు చేశాడు అని. అతని భార్య నుగులదేవి మహా శివభక్తురాలు. ఆమె ఈ మల్లికార్జున స్వామిని పూజిస్తూ దేవరదాసమయ్య అనే శివభక్తుని ఆహ్వానించగ, జైనులు దీనికి అభ్యంతరం తెలిపారు. ఈ సంఘటనలో శివశరణులు విజయం సాధించగా, జైనులు పరాజయం చెందారని చరిత్ర చెబుతుంది. ఈ సంఘటన ఈ ఆలయ ఆధ్యాత్మిక చరిత్రలో ఒక ముఖ్య ఘట్టంగా నిలిచింది.

### ఆధ్యాత్మిక ప్రాముఖ్యత :

బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున ఆలయంలో మహాశివరాత్రి, కార్తీకమాసం, నవాహ్నిక దీపోత్సవం, శివపార్వతుల కల్యాణం, వంటి వేడుకలు ఎంతో వైభవంగ జరుగుతాయి. ఈ సమయంలో హైదరాబాద్ సమీప పట్టణాల నుండియే కాక ఇతర రాష్ట్రాల నుండి కూడా లక్షలాదిమంది భక్తులు విచ్చేసి పూజలు నిర్వహిస్తారు. భక్తుల విశ్వాసం ప్రకారం, ఇక్కడ శివలింగాన్ని ఏ విధంగానైనా పూజించినా శివయ్య ప్రసన్నుడవుతాడని ప్రగాఢ నమ్మకం. భక్తుల కోరికలను తీర్చే భక్తవ శంకరుడు అనే నమ్మకం ఈ ఆలయానికి ప్రధాన విశిష్టత.







### శ్రీశైలం వరకు సొరంగ మార్గం :

స్థానిక కథనాల ప్రకారం, ఈ గుట్ట నుంచి శ్రీశైల మహాక్షేత్రం వరకు సొరంగ మార్గం ఉందని గ్రామ పెద్దలు చెబుతారు, మరియు శ్రీశైలమహత్యం గ్రంథాలలో కూడ దీనికి ప్రస్తావన ఉన్నట్లు భక్తులు చెబుతున్నారు. రాత్రి వేళల్లో ఇక్కడ సకల దేవతలు కొలువైన "ఇంద్రసభ" జరిగేదని పురాణ వచనం ఉంది.

### భక్తులకు పిలుపు :

శ్రీశైల సమానమైన పవిత్రత ఈ బీరంగూడ గుట్టలో దాగి ఉందని పవిత్రక్షేత్రాన్ని దర్శించి, మహాశివరాత్రి పర్వదినాల్లో, మరియు శివునికి ప్రీతీకరమైన కార్తీక మాసం ప్రత్యేక పూజలు పాల్గొని, ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి, భక్తులు కూడా విరివిగ విరాళాలు సమర్పించి స్వామివారి కృపకు పాత్రులవ్వాలని ఆలయ అధికారులు, పాలకమండలి సభ్యులు, భక్తులు కోరుతున్నారు.






# విద్యుత్ శాఖలో అవినీతి జలగలు !

## పైసలివ్వనిదే ఫైల్ కదలదు

- ప్రతి పనికి రేటు నిర్ణయం
- అటెండర్ నుంచి ఆఫీసర్ వరకూ ఇదే తంతు
- ఆగచాట్లు పడుతున్న రైతులు, వినియోగదారులు, కాంట్రాక్టర్లు

**విద్యుత్ శాఖలో అవినీతి రాజ్యమేలుతోంది.. ప్రతి పనికీ ఒక రేటు నిర్ణయిస్తారు. పైసలు ఇవ్వనిదే ఫైలు కదపరు. అటెండర్ నుంచి ఆఫీసర్ స్థాయి వరకు అందరికీ చేతులు తడపాల్సిందే.. ఏ ఒక్కరికి ముడుపులు అందకపోయినా కథ మళ్లీ మొదటికి వచ్చే అవకాశం ఉంది. అడిగినంత ఇవ్వకపోతే ఏవో కారణాలు చెప్పి కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిప్పుతున్నారని కాంట్రాక్టర్లు, రైతులు, వినియోగదారులు ఆరోపిస్తున్నారు. అవినీతి ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లకపోవడంతో వారు ఆడిందే ఆటగా సాగిపోతోంది. రూ.50 వేల కాంట్రాక్టు పని పూర్తి చేయడానికి సుమారు రూ.30 వేల కమిషన్ల రూపంలో విద్యుత్ శాఖ కార్యాలయంలో పంచాల్సి వస్తుందని, రైతులు, విద్యుత్ కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా విద్యుత్ కార్యాలయాల్లోఓ ఇదే పరిస్థితి నెలకొంది...**

**- మెదక్ ప్రతినిధి, అక్టోబర్ 30(సిరిన్యూస్):**



ఏళ్ల తరబడి ఆ శాఖలో అవినీతి కంపు కొడుతుంది. రోజురోజుకు అవినీతి మరింత పెరిగిపోతుంది తప్ప తగ్గడం లేదు. ఆ శాఖ పేరే విద్యుత్ శాఖ.. ఆ శాఖలో నిత్యం ఏదో ఒకచోట కొత్త విద్యుత్ లైన్ ఏర్పాటు చేయడానికి, పాత వాటి స్థానంలో కొత్త విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయడం ఆధారంగా కొత్త పార్టీ ఏర్పాటు చేయడం లాంటి పనుల కోసం విద్యుత్ శాఖలో టెండర్ నోటిఫికేషన్ విడుదల చేస్తుంటారు. టెండర్ వేసి పనులు దక్కించుకున్న జరగల మాదిరిగా పిల్చి పిప్పి చేస్తారనే విమర్శలున్నాయి.

## ప్రతి పనికి ఆ శాఖలో ఓ రేటు

విద్యుత్ శాఖలో రైతులు, వినియోగదారులు, కాంట్రాక్టర్లు ఇచ్చే మామూళ్లు అటెండర్ నుంచి ఆఫీసర్ దాకా ప్రతి ఒక్కరు వారి వారి స్థాయిలో ఓ రేటు నిర్ణయించి దాని ప్రకారం వసూలు చేస్తారని విమర్శలు న్నాయి. ఉదాహరణకు ఓ కాంట్రాక్టర్ కు సుమారు రూ.50 వేలు విలువగల ఓ టెండర్ మంజూరు అయితే దానికి సంబంధించిన కాంట్రాక్టు పని పూర్తి చేయడానికి కింద పేర్కొన్న విధంగా అధికారులు, ఇతర సిబ్బంది కమిషన్లు వసూలు చేస్తారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యుత్ శాఖలో జరుగుతున్న అవినీతిపై ఆరా తీస్తే కళ్ళు భైర్లు కమ్మే నిజాలు బయటపడ్డాయి. డివిజనల్ స్థాయి అధికారికి 3 శాతం (రూ.1500),అసిస్టెంట్ డివిజనల్ స్థాయి అధికారికి 3శాతం (రూ.1500), ఆ తర్వాత స్థాయి అధికారికి 3 శాతం (1500),అగ్రిమెంట్ కు 1శాతం (రూ.500),మంజూరు కాపీకీ 1శాతం (రూ.500), వర్క్ ఆర్డర్ స్టార్టింగ్ మరియు క్లోజింగ్ కోసం రూ 400, పిఓ కు రూ. 100,క్యాష్ సెక్షన్ 1 శాతం (రూ.500), అడ్మిన్ సెక్షన్ 1శాతం (రూ.500)గా నిర్ణయించి డబ్బులు దండుకుంటున్నట్లు తెలుస్తోంది. రూ.50 వేల కాంట్రాక్టు పని పూర్తి చేయడానికి సుమారు 30 వేల రూపాయలను కమిషన్ల రూపంలో విద్యుత్ శాఖ కార్యాలయంలో పంచాల్సి వస్తుందని విద్యుత్ కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.టెక్నికల్ సెక్షన్ కు 1 శాతం (రూ.500), డిటిఆర్ కు రూ.1000, మెటీరియల్ మంజూరుకు రూ.800, వైర్ మంజూరుకు రూ 800, గేటు పాస్ కు రూ.500 లు, వాచ్ మెన్ రూ.100 చొప్పున ధరలు నిర్ణయించి అటెండర్ స్థాయి నుంచి అధికారి స్థాయి వరకు డబ్బులు పంచుకుంటున్నట్లు ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా జోరుగా చర్చ జరుగుతోంది. రూ 50 వేల కాంట్రాక్ట్ పనులు పూర్తి చేయడానికి రూ.30వేలు లంచం రూపంలో విద్యుత్ శాఖ కార్యాలయంలో పంచాల్సి వస్తోందని విద్యుత్ కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## బినామీలకు కమీషన్ల నుంచి మినహాయింపు..

ఉమ్మడి మెదక్ జిల్లాలో నిత్యం రూ.కోట్లలో కాంట్రాక్ట్ పనులు జరుగుతుంటాయి. విద్యుత్ శాఖలో ప్రస్తుతం కాంట్రాక్టర్లుగా కొనసాగుతున్న వ్యక్తులలో సగానికంటే ఎక్కువ మంది అధికారులు ఇతర సిబ్బందికి సంబంధించిన బినామీలే కొనసాగుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అయితే ఆ కాంట్రాక్టర్లకు మాత్రం కమీషన్లు వసూలు చేయరని, ఏం అండలేని కాంట్రాక్టర్ల వద్దనే వసూలు చేస్తారని కార్యాలయంలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి..

## రైతుల నుంచి వసూళ్లు...

ప్రతి పనిలో సగానికిపైగా డబ్బులు కమీషన్ రూపంలోనే అధికారుల జేబులోకి వెళుతున్న విషయం బహిరంగ రహస్యమే. ఇక్కడ పని పూర్తి కావడానికి పనులు ఎక్కడైతే చేపడుతున్నారు. అక్కడి రైతులు లేదా సంబంధిత బాధ్యుల నుంచి వసూలు చేస్తారని తెలుస్తోంది. ఇదే విషయమై విద్యుత్ శాఖ ఉన్నత అధికారిని వివరణ కోరెందుకు ఫోన్ లో ప్రయత్నించగా అందుబాటులోకి రాలేరు.

# ఏసీబీకి చిక్కిన ట్రాన్స్ కో డీఈ

- **రైతు నుంచి రూ 21 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ వైనం**
- **మెదక్, మెహిదీపట్నం ఇండ్లలో సోదాలు**

**మెదక్ ప్రతినిధి, అక్టోబర్ 30(సిరిన్యూస్):** మెదక్ ట్రాన్స్ కో డీఈ షేక్ చాంద్ షరీఫ్ పాషా రైతు వద్ద లంచం తీసుకుంటూ ఏసీబి అధికారులకు రెడ్ హ్యాండేడ్ గా పట్టుబడ్డారు. ఏసీబి డీఎస్పి సుదర్శన్ తన సిబ్బందితో కలిసి గురువారం ట్రాన్స్ కో డీఈ కార్యాలయంలో రూ.21 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబి అధికారులు పట్టుకున్నారు. మెదక్ లో అద్దెకు ఉంటున్న ఇంట్లో, మెహది పట్నం లోని అతని సొంత ఇంట్లోనూ సోదాలు కొనసాగుతున్నాయి. మెదక్ జిల్లా పాపన్నపేట మండలం సీతానగర్ గ్రామానికి చెందిన పాపన్న గారి భాస్కర్ అనే రైతు తన పౌల్ట్రీ ఫాం కు సంబంధించి 25 కేవి ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయడం కోసమని డబ్బులు డిమాండ్ చేస్తుండటంతో బాధితుడు భాస్కర్ ఏసీబి అధికారులను అశ్రయించారు. ఏసిబి అధికారుల విచారణ లో ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయడానికి రూ 30 వేలు డిమాండ్ చేశాడని,అందులో భాగంగా రూ 9 వేలు ప్రైవేట్ వ్యక్తికి ఫోన్ పే ద్వారా చెల్లించాడని ..మిగతా రూ 21 వేలు ఇస్తేనే ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేస్తానని డీ చెప్పాడనీ..ఆ నగదు ఇస్తుండగా గురువారం ట్రాన్స్కో డి కార్యాలయంలో రెడ్ హ్యాండెడ్ గా పట్టుపడ్డాడని ఏసీబీ డిఎస్పి సుదర్శన్ తెలిపారు.

**బాధితుడి ఆవేదన :** సీతానగర్ గ్రామానికి చెందిన పాపన్న గారి భాస్కర్ రూ 18 లక్షలు బ్యాంకు రుణం తీసుకొని నూతనంగా పౌల్ట్రీ ఫారం నిర్మిస్తున్నాడు.అందులో 25 కే.వి ట్రాన్స్ఫార్మర్ అవసరం ఉందని పాపన్నపేట ట్రాన్స్ కో ఏఈ ని సంప్రదించాడు. రూ 1.10లక్షలతో నూతన ట్రాన్స్ ఫార్మర్ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశారు. దాన్ని వాళ్లు అడిగిన డబ్బులు ఇవ్వలేదని రూ 2.09లక్షలకు పెంచి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. దానిని తగ్గించడానికి ట్రాన్స్కో డిఈ కి రూ 50 వేలు ఇవ్వాలని పాపన్నపేట ఏఈ చెప్పాడని బాధితుడు భాస్కర్ తెలిపాడు. అందులో భాగంగా రూ 30 వేలు ఇచ్చానని,రూ 9 వేలు ఓ వ్యక్తికి ఫోన్ పే చేయగా మిగతా 21,000 రూపాయలు నేరుగా ఇస్తుండగా ఉమ్మడి మెదక్ జిల్లా డి.ఎస్.పి సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏసీబి అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ ట్రాన్స్ఫార్మర్ మంజూరు విషయమై మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ తో ఫోన్ చేయిస్తే నాకెందుకు ఫోన్ చేస్తున్నావని, ఎమ్మెల్యే వచ్చి పని చేస్తాడా.. ఎమ్మెల్యే పీఏ వచ్చి చేస్తాడా అని దురుసుగా మాట్లాడడని బాధితుడు పాపన్న గారి భాస్కర్ పేర్కొన్నాడు.





## చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ దాడి ఘటన మీద

# కేసు ఎందుకు నమోదు చేయడం లేదు..?

- సీజేపై జరిగిన దాడికి నిరసనగా నవంబర్ 1న లక్షలాది మందితో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 30 (సిరి న్యూస్) :** దేశ రాజధానిలో, అత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ మీద దాడి జరిగితే ఇంకా కేసులు ఎందుకు నమోదు చేయడం లేదు ? ఎన్నో కేసులను సుమోటో గా స్వీకరిస్తున్న పోలీసు వ్యవస్థకు, న్యాయవ్యవస్థకు చీఫ్ జస్టిస్ గారి మీద జరిగిన దాడి కనిపించడం లేదా..? అనేక విషయాల మీద స్పందించే మానవ హక్కుల కమిషన్ కు మౌనం ఎందుకు..? కోర్టులో దాడి జరిగినా కంటెంట్ ఆఫ్ కోర్టు, కోర్టు ధిక్కరణ కింద శిక్షలు ఎందుకు పడవని అని ఎంఆర్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవ పద్మశ్రీ మందకృష్ణమాదిగ అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మీడియా సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు చీఫ్ జస్టీస్ స్థానంలో ఉన్న దళితుడికే రక్షణ లేకపోతే దేశంలో సామాన్య దళితులకు రక్షణ ఎలా ఉంటుందని అన్నారు. ఈ దాడి జరిగి నేటికి 20 రోజుల గడుస్తున్నా ఇప్పటికీ కేసు నమోదు చేయకపోవడం దారుణమని అన్నారు. జస్టిస్ గవాయ్ గారి స్థానంలో ఉన్నత కులాలకు చెందిన జడ్జీ ఉంటే కేసు నమోదు చేయడంలో ఇలా నిర్లక్ష్యం చేసి ఉండే వారా? తను దళితుడు కాబట్టే స్పందించాల్సిన రాజ్యాంగ వ్యవస్థలు కూడా మౌనంగా ఉన్నాయని ప్రశ్నించారు. హర్యానాలో ఒక లాయర్కు జడ్జికి వాగ్వివాదం జరిగితే జడ్జిని అమర్యాదగా మాట్లాడినందుకే అతనిపై సుమోటో కేసు పెట్టి చర్యలు తీసుకుంటున్నప్పుడు, ఇక్కడ సీజే మీద బూటుతో దాడుచేసిన కూడా కేసులు, అరెస్టులు లేవని గుర్తుచేశారు. దేశ ప్రధాని కాంచి మొదలుకుంటే, ప్రతిపక్ష కాంగ్రెస్ అగ్ర నేతలు, దేశవ్యాప్తంగా దాడి ఘటనను ఖండించారని, ఈ ఘటన అనాగరికమైనది ఐనా అరెస్టులు, చట్టపరమైన కేసులు లేవని, దీనికి కారణం సిజె దళితుడు కావడమేనని మండిపడ్డారు. దాడిని ఖండించిన వాళ్లు కండన వరకే పరిమితమై అరెస్టుకు, కేసులు పెట్టాలని డిమాండ్ చేయకపోవడం ఆంతర్యం ఏమిటని..? ఈ ద్వంద్వ విధానాలతో దళితుల అస్తిత్వము ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాకు ఆత్మగౌరవం కంటే ఏది ముఖ్యం కాదని అన్నారు. విశ్వాసాలు, ధర్మాల పేరుతో దాడులకు దిగితే చట్టాలు వర్తించవా అని ప్రశ్నించారు. అందుకే జస్టిస్ బిఆర్ గవాయ్ మీద జరిగిన దాడి దళితులపైన, న్యాయ వ్యవస్థ మీద, రాజ్యాంగ స్ఫూర్తి మీద జరిగిన దాడిగా చూస్తున్నామని అన్నారు. దళితులు ఎంత ఉన్నత స్థానానికి కష్టపడి ఎదిగినా కుల రక్కసి వెంటాడుతుందని అన్నారు. అందుకే గవాయి పై జరిగిన దాడి ఘటనను నిరసిస్తూ జాతీయ స్థాయిలో దళితుల ఆత్మగౌరవ పోరాటం చేపడుతున్నామని అన్నారు. గవాయ్ పైన జరిగిన దాడి వల్ల దేశంలో ఉన్న దళితుల హృదయాలు తీవ్ర ఆవేదనకు గురయ్యాయని అన్నారు. కానీ మూడు వారాలుగా ఎదురు చూస్తున్నా నేటికీ న్యాయం జరగలేదని అన్నారు. కనుకనే ఉద్యమానికి పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. తక్షణమే దాడి ఘటన మీద కేసు నమోదు చేయాలి. నిందితుడిని అరెస్టు చేసి జైలులో పెట్టాలి. అలాగే ఈ ఘటన మీద సుప్రీం కోర్టు రిటైర్డు జడ్జీ చేత విచారణ జరిపించి దీని వెనుక ఉన్న శక్తులను గుర్తించాలి. ఇలాంటి ఘటనలు మళ్ళీ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా సహించేది లేదని అన్నారు. చీఫ్ జస్టిస్ గవాయి పై దాడి విషయంలో న్యాయాన్ని కోరుతూ నవంబర్ 1న లక్షలాది మందితో ఛలో హైదరాబాద్ పేరుతో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తామని, ఈ ర్యాలీలో ఆత్మగౌరవంతో జీవించాలని కోరుకునే దళిత ప్రజలు అలాగే న్యాయ వ్యవస్థ మీద గౌరవాన్ని నిలబెట్టడం కోసం, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడడం కోసం కులాలు, మతాలు, పార్టీలతో సంబంధం లేకుండా పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు. నవంబర్ 1న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి సెక్రటేరియట్ పక్కకు ఉన్న గల పెద్ద అంబేద్కర్ విగ్రహం వరకు దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన మహా ర్యాలీ జరుగుతుందని, ఈ ర్యాలీకిరాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి ప్రజలు తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో రామారాపు శ్రీనివాస్ మాదిగ ఎంఆర్ పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా ఇంచార్జ్, వీఎస్ రాజు మాదిగ ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు జిల్లా ఇన్చార్జ్ పెద్ద గీత మాదిగ ఎంఎంఎస్ రాష్ట్ర నాయకురాలు, అబ్రహం మాదిగ ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు, దేవరంపల్లి అశోక్ మాదిగ ఎం జె ఎఫ్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్, వి హెచ్ పి ఎస్ జిల్లా కన్వీనర్, నల్లోల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి వెలమల ప్రమోద్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, రామ్ చందర్ మాదిగ ఎం.ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు, ముక్కగళ్ళ కవిత మాదిగ ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షులు, పొట్టోల్ల వెంకటేష్ మాదిగ ఎంఎస్పి సీనియర్ నాయకులు సడకుల కృష్ణ మాదిగ ఎమ్మెస్పీ సీనియర్ నాయకులు బూడిద నవాజ్ మాదిగ ఎంఎస్పి సీనియర్ నాయకులు, జయరాజ్ మాదిగ ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు, బాపనపల్లి రవి మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, కేసారం నటరాజ్ మాదిగ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి, బండ రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి, మచ్చుకురి సాయిల్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి, కొంగేరి కృష్ణ మాదిగ, జాన్ మాదిగ విజయ్ ప్రసాద్ మాదిగ, ఎర్రోళ్ల రమేష్ మాదిగ, ఏర్పుల పెంటయ్య మాదిగ, కందుకూరు యేసయ్య, బందెల రవికుమార్ మాదిగ, దర్బార్ రమేష్ మాదిగ, భాస్కర్ మాదిగ, ఇరిగిపల్లి శివ మాదిగ, మల్లెపల్లి శ్రీకాంత్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ చోరీపై కాంగ్రెస్ సంతకాల సేకరణ కార్యక్రమానికి అపూర్వ ఆదరణ



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 30 (సిరి న్యూస్) :** ఓట్ చోరీ పై కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ చేపట్టిన ఉద్యమానికి మద్దతుగా దేశవ్యాప్తంగా ఏఐసీసి చేపట్టిన ఓట్ చోరీ సిగ్నేచర్ క్యాంపెయిన్ లో భాగంగా సంగారెడ్డి నియోజకవర్గంలో చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమానికి అపూర్వ ఆదరణ లభించింది. నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద సంఖ్య లో ప్రజలు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. సంగారెడ్డి నియోజకవర్గ పరిధిలో నీ నాలుగు మండలాల పరిధిలో నీ 89 గ్రామ పంచాయతీ లు, సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీ ల పరిధి లోని 64 వార్డులలో సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 18 వేల మంది సిగ్నేచర్ క్యాంపెయిన్ లో పాల్గొన్నారు. గురువారం టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి నేతృత్వంలో సంగారెడ్డి లో జగ్గారెడ్డి ఇంట్లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జగ్గారెడ్డి మాట్లాడుతూ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మీనాక్షి నటరాజన్ , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సంగారెడ్డి నియోజకవర్గం లో ఓట్ చోరీ సిగ్నేచర్ క్యాంపెయిన్ నిర్వహించామన్నారు. సంగారెడ్డి నియోజకవర్గం లో నీ నాలుగు మండలాల లోని 89 గ్రామాలు, సదాశివ పేట, సంగారెడ్డి మున్సిపాలిటీ లలోని 64 వార్డుల్లో సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. దొంగ ఓట్ల ను తయారుచేసి వాటి ద్వారా బీజేపీ కేంద్రంలో అధికారం లోకి వస్తోంది. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అమిత్ షా, ప్రధాన మంత్రి మోడీ, దొంగ ఓట్ల తో యాభై నుండి అరవై ఎంపి స్థానాలు గెలిపించుకున్నారు. ఒక రాష్ట్రం లో ఉన్న ఓట్లను మరో రాష్ట్రం లో ఒక జిల్లాలో ఉన్న ఓట్లు మరో జిల్లా లో మారుస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. దొంగ ఓట్ల ప్రక్రియను బీజేపీ చేస్తోందని రాహుల్ గాంధీ సాక్ష్యాధారాల తో సహా నిరూపించిన ఎన్నికల కమిషన్ పట్టించుకోవడం లేదు. బీజేపీ కి కేంద్ర ఎన్నికల కమిషన్ లు ఇద్దరూ లోపాయకారి ఒప్పందం లో భాగంగానే ఈ ఓట్ చోరీ జరుగుతోంది. ఇదే విషయమై రాహుల్ గాంధీ పార్లమెంట్ లో ఎన్నో సార్లు ప్రస్తావించడం జరిగింది. ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. ప్రజలకున్న ఓటు అనే హక్కును బీజేపీ పార్టీ కాలరాస్తున్నరు. దేశ ప్రజలకు అంబేద్కర్ ఇచ్చిన ఓట్ హక్కును మోడీ, అమిత్ షా లు కాల రాస్తున్నారు. రాహుల్ గాంధీ , మల్లికార్జున ఖర్గే ఇచ్చిన పిలుపు మేరకు, ప్రతీ గ్రామంలో వంద మంది ఓటర్లతో సంతకాల సేకరణ చేపట్టడం జరిగింది. సంగారెడ్డి నియోజకవర్గం లో 89 గ్రామాలు, 64 వార్డుల కలిపి 18 వేల సంతకాల సేకరణ చేపట్టడం జరిగింది. రేపు గాంధీ భవన్ కు ఈ సంతకాల సేకరించిన పత్రాలను గాంధీ భవన్ లో సబ్మిట్ చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ చేర్యాల ఆంజనేయులు, సంగారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘు గౌడ్, సదాశివపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు , సిడిసి చైర్మెన్ రామ్ రెడ్డి, సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు జార్జ్, సంగారెడ్డి మండల అధ్యక్షుడు బుచ్చిరాములు, కొండాపూర్ మండల అధ్యక్షుడు, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సదాశివపేట మండల అధ్యక్షుడు సిద్దన్న, సదాశివపేట పట్టణ అధ్యక్షుడు సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ లు రామచందర్ నాయక్, కుమార్ , నాయకులు కూన సంతోష్, కిరణ్, నర్సింహారెడ్డి, ఆశి రెడ్డి, గుండు రవి, శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

# అనుమతి లేని వికాస్ వొకేషనల్ కాలేజ్‌కు నోటీసులు జారీ





Office of the District Intermediate Educational Officer, Sangareddy District

PUBLIC NOTICE

All the Parents/Students are hereby informed that provisional affiliation for the academic year 2025-26 is not granted till date to Vikas Vocational Junior College, situated at Opp: IB, Shanthinagar, Sangareddy.

Therefore, all the Students/Parents who are seeking admission into intermediate colleges are inform that not to take admission into said Vikas Vocational Junior College, situated at Opp: IB, Shanthinagar, Sangareddy. The Telangana Board of Intermediate Education/this office doesn't bear any responsibility for getting admission in the said college.

District Intermediate Edn. Officer, Sangareddy District
DIEO, SANGAREDDY

Date: 30.10.2025.

Copy to the DPRO, Sangareddy for publication.

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 30 (సిరి న్యూస్) :**సంగారెడ్డి జిల్లా శాంతిన గ ర్‌లో నడుస్తున్న వికాస్ వొకేషనల్ జూనియర్ కాలేజ్‌కు ప్రభుత్వ అనుమతి లేనట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డీఐఈఓ గోవింద్‌రావు స్పష్టం చేశారు. ఈ మేరకు గురువారం ఒక పబ్లిక్ నోటీసు జారీ చేశారు. ఆ కాలేజీకి గత సంవత్సరం నుండి నడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు అనుమతి మంజూరు కాలేదని పేర్కొన్నారు. శాంతి నగర్ లోని ఐబీ ఎదురుగా ఉన్న వికాస్ వొకేషనల్ జూనియర్ కాలేజ్ గుర్తింపు లేకుండా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు, విద్యార్థులు తమ పిల్లలను ఈ సంస్థలో చేర్పించకూడదని సూచించారు. డీఐఈఓ మాట్లాడుతూ, గుర్తింపు లేని విద్యాసంస్థల్లో చేరితే విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉందని హెచ్చరించారు. అలాగే, ఆ కాలేజీలో చేరిన విద్యార్థులపై తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు లేదా డీఐఈఓ కార్యాలయం ఎటువంటి బాధ్యత వహించబోదని ఆయన స్పష్టం చేశారు.

# విజయవంతంగా ముగిసిన ఇండస్ట్రీ కాంక్లేవ్




- విద్యా సంస్థలు – పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించేలా అర్థవంతమైన చర్చలు




**పటాన్ చెరు అక్టోబర్ 30 (సిరి న్యూస్) :** గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, హైదరాబాదులో 'కృత్రిమ మేధస్సు (ఏఐ) కాలంలో జెన్-జెడ్: పునర్ నిర్మించే పని' అనే అంశంపై ఒక రోజు ఇండస్ట్రీ కాంక్లేవ్ ను విజయవంతంగా నిర్వహించారు. ఇది ఆధునిక పని ప్రదేశంలో అభివృద్ధి చెందుతున్న గతిశీలతను అన్వేషించడానికి ప్రముఖ పరిశ్రమ నాయకులను ఒకచోట చేర్చింది. మూన్ లైట్ సహ వ్యవస్థాపకుడు, వ్యాపార సలహాదారు, హచ్-వోడాఫోన్ మాజీ కార్యనిర్వహణాధికారి సామ్యూల్ సెల్వకుమార్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై కీలకోపన్యాసం చేశారు. అహ్మదాబాదు లోని అదానీ గ్రూపు మానవ వనరుల విభాగం మాజీ ఉపాధ్యక్షుడు, ప్రస్తుతం బిట్స్-పిలానీ హైదరాబాదు ప్రాంగణంలో అనుబంధ అధ్యాపకుడు అనిల్ కలప విశిష్ట వక్తగా వ్యవహరించారు. ఈ కాంక్లేవ్ లో భాగంగా రెండు ఆకర్షణీయమైన ప్యానెల్ చర్చలు జరిగాయి. మొదటి ప్యానెల్ లో వరుణ్ గోయల్ (యూనివర్సిటీ రిలేషన్స్ లీడర్, ఎర్లీ కెరీర్, నోకియా); ఎం. అజయ్ (సీహెచ్ఆర్వో, ఓక్ ట్రీ క్యాపిటల్); జయశ్రీ సాథి (స్టేట్ స్ట్రీట్ మేనేజింగ్ డైరెక్టర్) పాల్గొని, 'ఏకాగ్రతను భంగపరిచే ప్రపంచంలో స్థిరమైన కెరీర్లు' అనే అంశంపై చర్చించారు. రెండవ ప్యానెల్ లో షాలిని సహాయ్ (సీనియర్ ఉపాధ్యక్షురాలు, హెడ్-మార్కెటింగ్ అండ్ కమ్యూనికేషన్స్, భారత్ ఫైనాన్షియల్ ఇంక్లూజన్ లిమిటెడ్); నాగార్జున మల్లాడి (ఉపాధ్యక్షుడు, హెడ్ - ఏఐ కేపబిలిటీ డెవలప్ మెంట్, టెక్ మహీంద్రా); గిరి ప్రసాద్ తేజోమూర్తి (అధ్యక్షుడు, రాణే మద్రాస్ లిమిటెడ్, ఆఫ్టర్ మార్కెట్ ప్రొడక్ట్స్ డివిజన్) ఉన్నారు. వారు 'మానవ-కృత్రిమ మేధస్సు భాగస్వామ్యం: ఉద్యోగాలను భర్తీ చేయడం కాదు, పాత్రలను పునర్నిర్వచించడం' అనే అంశంపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. వీటికి అదనంగా, దీపక్ తాడూరు, హర్షవర్ధన్ నాయకత్వం, మార్గదర్శకుడు (ట్రైల్ బ్లేజర్) అనే అంశాలపై ప్రసంగించారు. పీడబ్ల్యూసీ ఉమెన్ లీడర్ షిప్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ ను పూర్తిచేసిన విద్యార్థులకు విశిష్ట అతిథులు ప్రశంసా పత్రాలను బహుకరించారు. అలాగే వేసవి ఇంటర్న్ షిప్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన ఐదుగురు ఎంబీఏ విద్యార్థులకు అవార్డులను కూడా అందజేశారు. గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా సమావేశం లక్ష్యాన్ని వివరించి, అతిథులను స్వాగతించగా, మార్కెటింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్, కెరీర్ సర్వీసెస్-పీజీ ప్రోగ్రామ్ చైర్ డాక్టర్ రాకేష్ నాయుడు వందన సమర్పణ చేశారు. విద్యా సంస్థలు, పరిశ్రమల మధ్య అర్థవంతమైన పరస్పర చర్యలను పెంపొందించే నెట్ వర్కింగ్ భోజనంతో ఈ కాంక్లేవ్ ముగిసింది.

# బిస్లేరీ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమల్లో సీఐటీయూ యూనియన్ ఏర్పాటు




**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 30 (సిరి న్యూస్) :** ఐడిఏ పాశమైలారంలోని బిస్లేరీ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో సిఐటియు అనుబంధంగా యూనియన్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బిస్లేరీ ఎంప్లా యిస్ యూనియన్ అధ్యక్షులు అతిమేల మాణిక్ అన్నారు. గురువారం పటాన్చెరువు శ్రామిక్ భవన్లో జరిగిన బిస్లేరీ ఇంటర్నేషనల్ పరిశ్రమ కార్మికుల సమావేశానికి ముఖ్యఅతిథిగా అతిమేల మాణిక్ హాజరై మాట్లాడుతూ ప్రజాస్వామ్య యుతంగా ఐడిఏ పాశమైలారం ఫేస్-3 లో గల బిస్లేరీ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో కార్మికులు అందరూ ఐక్యంగా సిఐటియు అనుబంధంగా యూనియన్ ఏర్పాటు చేసుకున్నారని, కార్మికులందరికీ సిఐటియు అభినందనలు తెలియజేస్తుందని అన్నారు. కార్మికులు అందరూ ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం సిఐటియు నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. యూనియన్ ఏర్పాటుకు చేసుకున్న విషయాన్ని రిజిస్ట్రేషన్ కాపీ జతపర్చి యాజమాన్యానికి లెటర్ ఇవ్వడం జరిగిందని అన్నారు. యాజమాన్యం సానుకూలంగా స్పందించి త్వరలోనే యూని యన్ ఇంట్రడక్షన్ జాయింట్ మీటింగ్ ఇస్తుందని ఆశిస్తున్నామని అన్నారు. యాజమాన్యం యూనియన్ కు సహకరించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. యూనియన్ ఏర్పాటు చేసుకున్న విషయాన్ని రిజిస్ట్రేషన్ కాపీ జతచేస్తూ కార్మిక శాఖ అధికారులు డిప్యూటీ లేబర్ కమిషనర్, జాయింట్ లేబర్ కమిషనర్, సిఐ భానూర్, డీఎస్పీ పటాన్చెరువు కి లెటర్ ద్వారా సమాచారం ఇవ్వడం జరిగిందని అన్నారు. కార్మిక సమస్యల పరిష్కారం కోసం యూనియన్ కృషికి సహకరించాలని అన్నారు. ఈ సమావేశంలో సిఐటియు పటాన్చెరువు ఏరియా నాయకులు బి.నాగేశ్వరరావు ఐడిఏ పాశమైలారం క్లస్టర్ నాయకులు రాజు బిస్లేరీ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రెటరీ ఎన్.శేఖర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, జాయింట్ సెక్రెటరీ అజయ్ ఠాకూర్, కోశాధికారి నవీన్ కమిటీ సభ్యులు రాము నాయక్, అమిత్ కార్మికులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- బీఆర్ఎస్ నాయకులు దాచారం కనకయ్య



**గజ్వేల్, అక్టోబర్ 30 (సిరి న్యూస్) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ విజయం ఖాయమని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొండపోచమ్మ మాజీ డైరెక్టర్ దాచారం కనకయ్య పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపు తథ్యమన్నారు. జూబ్లీహి ల్స్ నియోజకవర్గ ప్రజలు బిఆర్ఎస్ అభ్యర్థికి బ్రహ్మరథం పడుతున్నారని ఎవ్వరి నోట విన్న గులాబీ ముచ్చటనే వినిపిస్తుందన్నారు. కాంగ్రెస్ ఎన్ని అబద్దాలు ప్రచారం చేసిన కుట్రలు, కుతంత్రాలు పన్నిన బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపును అడ్డుకోలేరన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు చాలా తెలివిమంతులని ఎవరికి ఓటు వేయాలో వారికి తెలుసు అని అన్నారు. అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కు జూబ్లీహిల్స్ ప్రజలు ఓటర్లు ఉప ఎన్నికల ద్వారా తగిన బుద్ధి చెప్తారని తెలిపారు. బిఆర్ఎస్ పదేళ్ల పరిపాలనలో మాజీ సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ప్రవేశ పెట్టిన పథకాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు..

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

- ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి



**గుమ్మడిదల, అక్టోబర్ 30 (సిరి న్యూస్) :** గుమ్మడిదల మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు గుమ్మడిదల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈనెల 31 వ తేదీనాడు మండలంలోని అన్నారం, గుమ్మడిదల, నల్లవల్లి, కొత్తపల్లి, కానుకుంట గ్రామాలలో ఈ ఖరీఫ్ సీజన్ కు గాను వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. వరి కోసిన రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# పశువులకు రోగాలు రాకుండా ముందు జాగ్రత్త వహించాలి

**ఝురాసంగం అక్టోబర్ 30 (సిరి న్యూస్) :** రైతులు పశువులకు రోగాలు రాకుండా అవగాహన పెంచుకొని ముందు జాగ్రత్త వహించాలని సంగారెడ్డి జిల్లా పశుసంవర్తన శాఖ పశు వైద్య సంచాలకులు డాక్టర్ వసంతకుమారి అన్నారు. కోహిర్ మండల పరిధిలోని కవేలి గ్రామంలో పశువులకు రోగ నిరోధక శక్తి పెంచడానికి గాలికుంటు టీకాలు వేయించాలన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పశువైద్యంపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి ముస్తజాఫ్, సిబ్బంది మౌనిక అనురాధ శోభ రాణి మల్లికార్జున్ తదితరులు ఉన్నారు.



Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.



# కొనుగోలు కేంద్రాల్లో టార్పలిన్స్ అందుబాటులో ఉంచాలి

- అన్ని సౌకర్యాలు కల్పించాలని సెంటర్ నిర్వాహకులను ఆదేశం
- ఇన్‌చార్జి తహసీల్దార్ శ్రీనివాస్



**అక్టోబర్ 30 (సిరి న్యూస్) :** వెల్దుర్తి మండలం లోని అన్ని కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని వెల్దుర్తి తహసీల్దార్ శ్రీనివాస్ కొనుగోలు కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. గురువారం మండలం కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో కొనుగోలు కేంద్ర నిర్వాహకులతో ఏర్పాటుచే సిన సమావేశంలో మాట్లాడుతూ.... రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం రవాణా చేయాలని ఆదేశించారు. ధాన్యం రక్షణ చర్యలు తీసు కోవాలని స్పష్టం చేశారు. ఆరుబయట ఉన్న ధాన్యం తడవకుండా రక్షణ చర్యలు తీసుకో వడంతో పాటు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. . అన్ని కొనుగోలు కేంద్రాల్లో టార్పలిన్స్ టా రైతులకు అందుబాటులో ఉంచాలని అన్ని సౌకర్యాలు కల్పించాలని సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తాహాసిల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నర్సింగ్ యాదవ్, సొసైటీ సీఈఓ అశోక్ రెవిన్యూ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు, కొనుగోలు కేంద్రాల నిర్వాకులు సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన



**కౌడిపల్లి అక్టోబర్ 30 ( సిరి న్యూస్ )**మండల పరిధి సలాబత్ పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఎంపీడీవో శ్రీనివాస్ గురువారం పరిశీలించారు. గ్రామంలో తిరిగి ఇందిరమ్మ లబ్ధిదారులతో జరుగుతున్న పనులపై ఆరా తీశారు.. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామంలో మొత్తం 7 ఇల్లు నిర్మాణంలో ఉన్నాయని ఇప్పటివరకు నాలుగు ఇందిరమ్మ ఇండ్లకు బీస్మెట్ బిల్ అందాయని అన్నారు. నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు లబ్ధిదారులకు సందేహాలు ఉంటే అడిగి తెలుసుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

## డ్రగ్స్ నిర్మూలన, సైబర్ నేరాలపై అవగాహన



**నార్సింగి, అక్టోబర్ 30 (సిరి న్యూస్) :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జిల్లా ఎస్పీ డీ వీ శ్రీనివాస రావు ఆదేశాల మేరకు స్థానిక ఎస్ఐ బీమరి సృజన అధ్యక్షతన పోలీసు కళా బృందం ఆధ్వర్యంలో గురువారం విద్యార్థులకు పలు అంశాలపై అవగా హన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ నిర్మూలన, సైబర్ నేరాల పై అవగాహన, రోడ్డు భద్రత, బాల్య వివాహాల నివారణ పై ఆట పాటలతో అవ గాహన కల్పించారు. అలాగే విద్యార్థులు క్రమ శిక్షణ తో ఉంటే విద్య దానంతట అదే అలవడుతుందని, చెడు సహవాసా లకు, వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎస్ఐ సృజన, కళాబృందం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ బీమరి సృజన, పోలీస్ సిబ్బంది తో పాటు కళాబృందం హెడ్ కానిస్టే బుల్ సురేందర్, సభ్యులు, కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్ గౌడ్, కళాశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.



# గాలివానతో నేలవాలిన వరిపైర్లు

- సమాచారం ఇచ్చినా పరిశీలించని వ్యవసాయ శాఖ అధికారులు

**మనోహరాబాద్, అక్టోబర్ 30 (సిరి న్యూస్) :** అకాల వర్షం ఆపై తీవ్ర గాలి దుమారంతో కోతకొచ్చిన వరి పంటలు నేల వాలాయి. దీంతో ఆరుకాలం అప్పులు చేసి లాగోడిపట్టి కష్టపడి పండించిన పంటలు నేల వాడడంతో రైతులు కన్నీరు పెట్టుకుంటు న్నారు. తమ పంటలు నేల వాలాయని రైతులు వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినా పరిశీలించలేదని రైతులు వాపోతున్నారు. మెంతా తుఫాను ప్రభావంతో బుధవారం తెల్లవారు నుండి అర్ధరాత్రి వరకు తీవ్ర గాలితో పాటు వర్షం కురవడంతో కోతకు వచ్చిన వరి పంటలు నేల వాలాయి. మండలంలోని పలు గ్రామాలలో రైతులు సాగు చేస్తున్న వరి పంటలు నేలవా లాయి . మండలంలోని తుపాకులపల్లి గ్రామంలో రైతు నరేందర్ కు చెందిన వరి పంట నేల వాలడంతో వ్యవసాయ శాఖ అధి కారులకు సమాచారం ఇచ్చి నేలవాలిన వరి పంట ఫోటోలు పెట్టిన అధికారులు వచ్చి పరి శీలించలేదని వాపోయాడు. ఇప్పటికైనా అధి కారులు నిద్రావస్థ నుండి తేరుకొని మండలంలో నేల వాలిన వరి పంటలను పరి శీలించి ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.



## ఐక్యత దినోత్సవాన్ని విజయవంతం చేయండి



**మెదక్ అక్టోబర్ 30 (సిరి న్యూస్):** జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా, సర్దార్ వల్లభ భాయ్ పటేల్ గారి 150వ జయంతి పురస్కరించుకొని, జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమం నిర్వహించబడుతుందని జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యువత,ప్రజలు,వివిధ శాఖల అధికారులు, సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం 07:00 గంటలకుబోధన్ చౌరస్తా నుండి రాందాస్ చౌరస్తా వరకు రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు.

# 2కే రన్ విజయవంతం చేయాలి

- వెల్దుర్తి ఎస్సై రాజు




**వెల్దుర్తి అక్టోబర్ 30 (సిరిన్యూస్):** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్క రించుకుని "జాతీయ ఏక్తా దివస్" సందర్భం గా జాతీయ సమైక్యతను చాటిచెప్పే "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నట్లు వెల్దుర్తి పట్టణ ఎస్సై రాజు తెలిపారు.గురువా రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోలీస్ విభాగం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మ కంగా చేపడుతున్న 2కే రన్ శుక్రవారం ఉదయం 7:00 గం,, గంగమ్మ టెంపుల్ నుండి ప్రారంభించి, వెల్దుర్తి పట్టణ కేంద్రంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్ వరకు నిర్వహించడం జరుగు తుందని, పట్టణ ప్రజలు, యువతీ యువకులు, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**నార్సింగి, అక్టోబర్ 30 (సిరి న్యూస్) :** బీఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు ఈరప్ప ఓం ప్రకాష్ యాదవ్ తమ్ముడి వివాహం ఆదివారం బీబీ పేట లో నిర్వహించారు. కొన్ని కారణాల వలన వివా హానికి హాజరు కాలేక పోయిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గురువారం బీఆర్ఎస్ మండల నాయకులతో కలిసి ఓంప్రకాష్ గృహానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన వధూ వరులను ఆశీర్వదించడానికి వచ్చిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కి ఓంప్రకాష్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిందం సవితా రవీందర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు విష్ణు వర్ధన్ రెడ్డి, ఓం ప్రకాష్ యాదవ్ తదిత రులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కల నెరవేర్చిన కాంగ్రెస్



- పటాన్ చెరువు ఆత్మ కమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి

**గుమ్మడిదల, అక్టోబర్ 30 (సిరి న్యూస్)** : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో నిరుపేద ప్రజల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని పటాన్ చెరువు ఆత్మ కమిటీ చైర్మన్ కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం పురపాలక సంఘం కేంద్రమైన గుమ్మడిదలలోని మిరియాల శకుంతల ఇందిరమ్మ పథకంలో నిర్మాణం చేపట్టిన ఇంటి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కార్యక్రమం శరవేగంగా సాగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు సకాలంలో ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకొని తన సొంత ఇంటి కలను నెరవేర్చుకుంటున్నారని తెలిపారు. నిరుపేదల ప్రజల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఇలాంటి మంచి అవకాశాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుపేద ప్రజలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. వారి సొంత ఇంటి కలలు నెరవేర్చి సకాలంలో బిల్లులను చెల్లించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగ్ రావు, మైపాల్ రెడ్డి, అంజనేయులు, బాలరాజ్ యాదవ్, కిరణ్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జప్తుచేసిన గోదాములలో నిల్వ ఉంచిన బియ్యం బహిరంగ వేలం

- జిల్లా అదనపు కలెక్టర్ మాధురి

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 30 (సిరి న్యూస్)** :జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థ కింద పంపిణీ చేయబడుతున్న బియ్యాన్ని అక్రమంగా వ్యాపారం చేస్తున్న వ్యక్తుల నుండి జప్తు చేయబడి గోదాములలో నిల్వ ఉంచిన బియ్యం సుమారు 3,872.05 క్వింటాళ్ల సరుకు యేలా వున్నదో అలా పద్ధతిన 11 నవంబర్ 2025 సాయంత్రం 4:00 గంటలకు బహిరంగ వేలం ద్వారా విక్రయించబడుతుందని జిల్లా అదనపు కలెక్టర్ మాధురి, గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనదలచి ఆసక్తి కలిగిన వారు ప్రభుత్వ ఎక్సైజ్ శాఖ గుర్తింపు పొందిన బీవరేజెస్, డిస్టిలరీ సంస్థల ప్రతినిధులు (ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖల ద్వారా ఆమోదం పొందిన వారు మాత్రమే) తమ సీల్డ్ కోటేషన్లు సంబంధిత పత్రాలను సమర్పించవలసిందిగా కోరారు. కోటేషన్లు తేదీ 11 నవంబర్ 2025 సాయంత్రం 3:00 గంటల వరకు స్వీకరించబడతాయి. ప్రతినిధుల సమక్షంలో కోటేషన్లు తెరచి పరిశీలించబడతాయి, అదే రోజు సాయంత్రం 4:00 గంటలకు బహిరంగ వేలం నిర్వహించబడుతుంది. వేలానికి సంబంధించిన పూర్తి వివరాలకు జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయములో సంప్రదించవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ మాధురి తెలిపారు.

# రన్ ఫర్ యూనిటి విజయవంతం చేయండి



**ఝరాసంగం అక్టోబర్ 30 (సిరి న్యూస్)**: ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయి పటేల్ 150వ జయంతి సందర్భంగా ఝరాసంగం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఝరాసంగం ఎస్.ఐ క్రాంతి కుమార్ తెలిపారు. నేడు ఉదయం (అక్టోబర్ 31, 2025) ఉదయం 7 గంటలకు ఝరసంగం పోలీస్ స్టేషన్ వద్ద నుంచి కుప్పానగర్ వైపునకు 2K రన్ ప్రారంభమవుతుంది. ఈ కార్యక్రమానికి జహీరాబాద్ డీఎస్పీ , హద్నూర్ సీఐ ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. పోలీస్ సిబ్బంది, యువకులు,విద్యార్థులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎస్.ఐ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు




# అభివృద్ధి కోసం బీజేపీకి ఓటు వేయండి

- పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి




**అమీన్ పూర్, అక్టోబర్ 30, (సిరి న్యూస్)** : జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం బీజేపీ అభ్యర్థి కి ఓటు వేసి గెలి పించాలని ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం శ్రీనగర్ కాలనీ, ఎల్లారెడ్డి గూడ లో పలు ప్రాంతాల్లో బీజేపీ అభ్యర్థి శ్రీ లంకల దీపక్ రెడ్డి కి మద్దతుగ ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ... పదేండ్లు అధికారం లో ఉన్న బీఆర్ఎస్ పార్టీ, ఇప్పుడు అధికారం లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజల కు చేసింది ఏమీ లేదన్నారు. ఎన్నికల కోసం సినీ కార్మికులకు అడ్డగోలు వాగ్దానాలు చేయడం, మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోవడం, మంత్రులు గతంలో ఎన్నడూ లేని విధంగా హైదరాబాద్ వీధుల్లో హడావుడిగా తిరగడం వంటివి ఆ పార్టీ తీవ్ర ఒత్తిడిలో ఉందనడానికి నిదర్శనమని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేసి, ఓట్లు అడుగులన్నారు. ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్, బీ ఆర్ ఎస్ పార్టీ లకు గుణపాఠం చెప్పడానికి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సరైన వేదిక అని చెప్పారు, ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి భారత్, బీజేపీ సీనియర్ నాయకురాలు రామ పద్మా రెడ్డి, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, పలువురు బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# సదర్ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 30 (సిరి న్యూస్)** : సంగారెడ్డి పట్టణంలో నవంబర్ 5న సదర్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న కార్యక్రమం సదర్ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేర్యాల ఆంజనేయులు కుర్మ యాదవ్, మాజీ ఎంపీపీ, తొగర్ పల్లి ప్రభు కుర్మ యాదవ్, ఆత్మ కమిటీ ఛైర్మన్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా మైనారిటీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా షేక్ ఎజాజ్ పాషా



**గుమ్మడిదల రూరల్, అక్టోబర్ 30 (సిరి న్యూస్)** : జ్యోతిరావు పూలే బాబాసాహెబ్ అంబేద్కర్ కొమరం భీమ్ అబ్దుల్ కలాం ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలోని బిసి ఎస్సి ఎస్టి ఆల్ ఇండియా మైనారిటీ సంక్షేమ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా గుమ్మడిదల మండలంలోని బొంతపల్లి వీరన్న గూడెం గ్రామానికి చెందిన షేక్ ఎజాజ్ పాషా ను నియమిస్తూ ఆల్ ఇండియా బిసి ఎస్సి ఎస్టి మైనారిటీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కొత్త విజయ భాస్కర్ గురువారం నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా షేక్.ఎజాజ్ పాషా మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇంత బాధ్యత అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు కొత్త విజయ భాస్కర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నీతి నిజాయితీగా పనిచేస్తాననీ పేర్కొన్నారు సంక్షేమ అభివృద్ధి వారి హక్కుల సమాజ నిర్మాణం కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన తెలిపారు.

# విద్యార్థులకు వైద్యపరీక్ష



**చేగుంట అక్టోబర్ 30 (సిరి న్యూస్)** :చేగుంట మండల పరిదిలోని,రెడ్డిపల్లి గ్రామంలో ఉన్న, అంగన్వాడీ కేంద్రం, కేజీబీవీ గర్ల్స్ హాస్టల్ పిల్లల ఆరోగ్యానికి సంబంధించిన సమస్యలను, మండల వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ ఆదేశాల మేరకు సిహెచ్ఓ అనిసొద్దిన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించరు, ఈ సందర్భంగా సిహెచ్ఓ అనిసొద్దిన్ మాట్లాడుతూ హాస్టల్ ఉన్న విద్యార్థులు తమ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని వివరించారు, ఈ కార్యక్రమం లో ఏఎన్ఎం అనురాధ, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# రైతులకు అధికారులు అండగా ఉండండి

- తడిసిన ధాన్యాన్ని పరాబాయిల్డ్ కు తరలించాలి
- ధాన్యం కొనుగోలులో ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- జిల్లాలో ఇప్పటివరకు 10,530 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ అక్టోబర్ 30 (సిరిన్యూస్) :** ప్రతి సీజన్లో ధాన్యం కొనుగోళ్లకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని.రైతులకి ఇబ్బందులు కలగకుండా యుద్ద ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. గురువారం హవేలీఘన్పూర్ మండలం శాలిపేట్ గ్రామంలోని ఫ్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాసిల్దార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు జిల్లాలో 10,530 మెట్రిక్ టన్నుల ధాన్యం. కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు.ఆరుగాలం శ్రమించి రైతులు పండించిన పంట నష్టం కాకుండా..అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి..ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలన్నారు. కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే తేమ శాతం చూసి కొనుగోలు చేయాలనీ.వర్షం వల్ల పూర్తిగా తడిసిన ధాన్యాన్ని వెంటనే బాయిల్డ్ రైస్ మిల్లకు తరలించాలన్నారు. వాతావరణ దృష్ట్యా..రైతులు కూడా తేమ శాతం వచ్చాక నే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకరావాలాన్నారు. కొద్దిగా తడిసిన ధాన్యం అరబెట్టుకునేందుకు టార్పాలిన్ లను ఇచ్చి రైతులకు సహకరించాలన్నారు.నవంబర్ మొదటి వారంలో ఇంకా ఎక్కువ దాన్యం వచ్చే అవకాశం ఉంటుందని ఈలోగా కేంద్రాలలో ఉన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయిలో... వేగవంతం గా జరగాలన్నారు.ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో.... అధికారులు కూడా అంతే శ్రద్ధగా..బాధ్యతగా విధులు నిర్వహించాలని ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిపిఓ, స్పెషల్ ఆఫీసర్లు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ పర్యవేక్షణ చేయాలని... ప్రతి కేంద్రంలో మూమెంట్ రిజిస్టర్ పక్కాగా నిర్వహణ జరిగేలా చూడాలన్నారు. అలాగే ప్రతి కేంద్రంలో ఫ్లెక్సీ పైన రాష్ట్ర, జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్లు తప్పక ప్రదర్శించాలన్నారు. ట్రాక్ షీట్ అప్డేషన్ ఎప్పటికప్పుడు జరగాలని ప్రతి కేంద్రంలో కనీస మౌలిక వసతులు ఉండాలన్నారు.జిల్లావ్యాప్తంగా ఏర్పాటుచేసిన అన్ని ధాన్యం కేంద్రాలలో... కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని... ప్రాపర్ గా అన్ని ప్రక్రియల నిర్వహణ సరిగ్గా ఉండాలని...నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట హవేలీ ఘన్పూర్ తాసిల్దార్ సింధు రేణుక, రెవెన్యూ సిబ్బంది, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో పదవుల పంచాయతీ



**చేగుంట అక్టోబర్ 30 (సిరి న్యూస్) :** రాష్ట్ర కాంగ్రెస్‌లో నూతన మండల అధ్యక్షుల నియామకం,అనే అంశం ఇప్పుడు పార్టీలో ఒక నిశ్శబ్ద తుపాన్‌గా మారింది. నాలుగు నెలల కిందట ఉత్సాహంగా దరఖాస్తులు తీసుకున్న కాంగ్రెస్ పెద్దలు,ఇప్పుడు ఆ ఫైల్స్‌ను మూలన పెట్టేసి, కేడర్ నమ్మకాన్ని తాకట్టుపెట్టినట్లయ్యారు.

**దరఖాస్తులు తీసుకొని వదిలేసిన నాయకత్వం**

మండల స్థాయిలో క్రమబద్ధమైన కమిటీలు ఉండాలని, గ్రామస్థాయిలో కార్యకర్తలకు దిశా నిర్దేశం ఇవ్వాలని మాటిచ్చిన రాష్ట్ర నేతలు, ఇప్పుడు ఆ బాధ్యతను మరచిపోయినట్లున్నారు. పార్టీ బలపడాలంటే పునాదులు బలంగా ఉండాలి,కానీ పునాదిని విస్మరించి పైఅంతస్తు సర్దుకోవడమే కాంగ్రెస్ పెద్దల విధానంగా మారింది.

**ఇన్‌చార్జి మంత్రి, ఎమ్మెల్యే – నియోజక వర్గం ఇన్‌చార్జి సూచనలే తీర్పు**

పదవులు ఇవ్వడంలో ప్రజా ఆదరణ లేదా కృషి ఆధారాలు కాకుండా, ఎవరికి ఎంత పెద్ద పైరవీ ఉందన్నదే ప్రామాణికం అయింది.

## ▪ పైరవీల రాజకీయం, క్యాడర్ నిరాశ..!?

"ఎమ్మెల్యే చెబితే కుదురుతుంది", "మంత్రి పేరు వస్తే ఫిక్స్"ఇంచార్జ్ అనే చర్చలు కేడర్‌లో బహిరంగపడి పార్టీ నిర్వీర్యం అవుతుంది. ప్రజల్లో తిరగని కొంతమంది జిల్లా స్థాయి నాయకులు, కుటుంబ రాజకీయం బలపరుస్తుండటం,స్వచ్ఛతకు అంకితమైన కార్యకర్తలు, నాయకుల మనోధైర్యాన్ని దెబ్బతీస్తోంది.

**ప్రజా ఆదరణ లేని నాయకత్వం**

ప్రజల మధ్య తిరగని, కష్టకాలంలో, కేడర్‌తో నిలబడని వారిని పదవుల్లో పెట్టడం వల్ల పార్టీ ప్రతిష్ట దెబ్బతింటోంది. ఇలాంటి నియామకాలు ప్రజా, పార్టీ ఆశయాలకు ద్రోహం చేయడం అవుతుంది. ఇదే ధోరణి పార్టీలో కొనసాగితే, పార్టీ లోపల అసంతృప్తి పెరిగి, రాబోయే ఎన్నికల్లో కేడర్ మౌన తిరుగుబాటుకు దారితీసే ప్రమాదం ఉంది.

**కేడర్ విశ్వాసం పునరుద్ధరించాలి**

కాంగ్రెస్‌కు పునరుజ్జీవనం కావాలంటే పాత ఫైళ్ళను తెరిచి, పైరవీల బదులు ప్రజా సేవకు ప్రాధాన్యం ఇవ్వాలి. మండల, గ్రామ స్థాయి సైనికులే పార్టీ బలం, వారిని గౌరవించకపోతే పార్టీ పునరుద్దరణ మాటలకే పరిమితం అవుతుంది. కాంగ్రెస్ పాత విలువలు, నిష్పక్షపాతత్వం, ప్రజా సేవ, నైతిక నాయకత్వం మళ్లీ కేంద్రబిందువుగా మారకపోతే, "కాంగ్రెస్ పార్టీ" అనే శక్తి, "సెల్ఫీ గ్రూప్"గా కరిగిపోయే ప్రమాదం ఉంది.

## మన్నె కుల ధృవీకరణ పత్రం కోసం శేరిపల్లిలో ఆర్ఐ మేఘన సర్వే



**నార్సింగి, అక్టోబర్ 30 (సిరి న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కుల గణన సర్వేలో భాగంగా, ఎస్సీ కుల గణన కూడా నమోదు చేసిన విషయం తెలిసిందే. కాగా, మండలానికి చెందిన శేరిపల్లి గ్రామం నుండి ఎస్సీ మన్నె కులస్థులు కుల ధృవీకరణ పత్రం గురించి దరఖాస్తు చేశారని, వారికి వెంటనే మన్నె కుల ధృవీకరణ పత్రం జారీ చేయాలని మన్నె సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాయిని భాను ప్రసాద్ స్థానిక తహశీల్దార్ ను కోరారు. స్పందించిన మండల ఇంచార్జి తహశీల్దార్ ప్రభుదాస్ కుల ధృవీకరణ దరఖాస్తుల పై రెవెన్యూ ఇన్స్పెక్టర్ మేఘన కు సర్వే చేయాలని ఆదేశించారు. ఆదేశానుసారం ఆర్.ఐ మేఘన శేరిపల్లి గ్రామములో మన్నె కుల సర్వే నిర్వహించారు. కుల గణన ప్రకారం తహశీల్దారు ప్రభుదాస్ ఆదేశాల మేరకు అర్హులకు ధృవీకరణ పత్రాలను వెంటనే జారీ చేస్తామని హామీ మేఘన హామీ ఇచ్చారు. సర్వే కార్యక్రమములో ఆర్.ఐ మేఘన తో పాటు మెదక్ జిల్లా మన్నె కుల సంఘం ఉపాధ్యక్షుడు రాయిని భాను ప్రసాద్, మండల అధ్యక్షుడు శివోళ్ల చంద్రం, గ్రామ అద్యక్షుడు జంగర్ల గోవర్ధన్, రాయిని మహేష్, చింతల మైసయ్య, ధనరాజ్, బిక్షపతి బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఉప ఎన్నికపై ఉన్న సోయి రైతులపై లేదు



- ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**నార్సింగి, అక్టోబర్ 30 (సిరిన్యూస్) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పై ఉన్న సోయి రైతుల పై ఏ ఒక్క మంత్రికీ లేదని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మండిపడ్డారు. గురువారం మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల లో అంగరంగ వైభవంగా జరిగిన సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, నార్సింగి మాజీ సర్పంచ్ ఎర్రం అశోక్ గుప్తా మను మరాలు లహోరిక వివాహం లో ప్రభాకర్ రెడ్డి పాల్గొని నూతన వధూ వరులను ఆశీ ర్వదించారు. అనంతరం మోంతా తుఫానుకు తడిసిన ధాన్యాన్ని పరిశీలించి, తడిసిన ధాన్యం పై రైతుల బాధలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తడిసిన వడ్లను వెంటనే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాం లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించి రైతులలో సంతోషం కనిపించేలా పని చేసిందని అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదని, రైతులు పంట నూర్పిడి చేసి 15 రోజులుగా రోడ్లపై ఆరబెట్టినా, తూతూ మంత్రంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారే తప్ప ఎక్కడ కూడా కొనుగోలు చేయలేదని విమర్శించారు. అకాల వర్షానికి ధాన్యం పూర్తిగా తడిసిపోయి రైతులు ఇబ్బందుల పాలవుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ, లేని పక్షం లో కాంగ్రెస్ నాయకుల ఇల్లు ముట్టడిస్తామని ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# డీజిల్ దొంగల అరెస్ట్



**పెద్ద శంకరంపేట్: అక్టోబర్ 30 (సిరి న్యూస్) :** డీజిల్ దొంగలను శంకరంపేట పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. సిఐ రేణుక రెడ్డి, ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, అక్టోబర్ 29న చిల్లపల్లి బ్రిడ్జి వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా వెళ్తున్న బొలెరో వాహనం (TS08FF 3047) ను ఆపి పరిశీలించగా 6 ఖాళీ డబ్బాలు దొరికాయి.. విచారణలో సభావత్ రాహుల్ (వనపర్తి), కురుమ గణేష్ (కామారెడ్డి), తోకల నాగరాజు (మహబూబ్నగర్) లు ఈజీ మనకి అలవాటు పడిన వీరు తమ అవసరాలకు డబ్బు కావాలని ఒక పథకంతో డీజిల్ దొంగతనంలో పాలుపంచుకున్నట్లు బయటపడింది. రోడ్డు పక్కన ఆపి ఉన్న లారీ లో డీజిల్ దొంగలించి..బోరబండకు చెందిన అన్వర్ అనే వ్యక్తి లారీల నుండి దొంగలించిన డీజిల్ అమ్ముతున్నట్లు ఒప్పుకున్నారు. ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించగా ప్రధాన నిందితుడు అన్వర్ పరారీలో ఉన్నాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పెద్ద శంకరంపేట్ పోలీసులు తెలిపారు.

# సమ్మె చేస్తున్న కార్మికులకు షోకాజ్ నోటీసులు జారీ



**చేగుంట, అక్టోబర్ 30 (సిరి న్యూస్) :** ఏపిఎల్,అపోలో ట్యూబ్స్ యూనిట్ 5, మెదక్ జిల్లా చేగుంట మండలం వడియారం యూనిట్‌లో జరుగుతున్న అక్రమ బదిలీలకు వ్యతిరేకంగా కార్మికులు చేపట్టిన సమ్మె 24వ రోజుకు చేరుకుంది. ఇలాంటి పరిస్థితుల్లో కంపెనీ యాజమాన్యం యూనియన్ సభ్యులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తూ, కార్మికులను భయపెట్టే ప్రయత్నం చేస్తోంది. కంపెనీ ముందు పారదర్శకంగా, న్యాయపరమైన విధంగా జరుగుతున్న సమ్మెను,భంగం చేయాలనే ఉద్దేశంతో యాజమాన్యం వాట్సాప్ ద్వారా వ్యక్తిగతంగా నోటీసులు పంపించడం జరిగిందని,ఇది స్పష్టమైన బెదిరింపు చర్య అని, ఇది కార్మికుల ఐకమత్యాన్ని విచ్చిన్నం చేయాలనే కుట్రగా మేము భావిస్తున్నాము అని కార్మిక సంఘ నాయకులు అంటున్నారు,కార్మికులు ఈ సందర్భంగా మాట్లాడుతూ, బెదిరింపులు,నోటీసులు మాకు భయం కావు. మా హక్కుల కోసం, మా కుటుంబాల భవిష్యత్తు కోసం, అక్రమ బదిలీల రద్దు జరిగే వరకు ఈ పోరాటం కొనసాగుతుంది అన్నారు, ఈ కార్యక్రమంలో అపోలో ట్యూబ్స్ మజ్దూర్ సంఘ్ జనరల్ సెక్రటరీ: కుల్ల నర్సింలు. కోశాధికారి: కుంట రాజ్ కుమార్. జాయింట్ సెక్రటరీ: చవాన్ సురేష్. ఆర్గనైజింగ్ సెక్రటరీ: నవీన్ యాదవ్, శ్రీనివాస్. కార్యవర్గ సభ్యుడు: సునీల్ పాస్వాన్. యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

# వరిపంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి



**తూప్రాన్ అక్టోబర్ 30 (సిరి న్యూస్) :** తూప్రాన్ మండలం జెండా పల్లి గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారులు చేపట్టిన పంట నమోదు కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాధికారి దేవకుమార్ పరిశీలించారు. జెండా పల్లి గ్రామంలో పంటల నమోదు పరిశీలన చేశారు అలాగే రైతులకు వరి పంటలో ప్రస్తుతం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరంగా తెలియజేసారు.అలాగే వివిధ పంటల దిగుబడులను అడిగి తెలుసుకున్నారు. రాబోయే రబీ కాలం కూడా విత్తనాలు, ఎరువులు మరియు పురుగు మందుల విషయం లో రైతులు తగిన జాగ్రత్త లు తీసుకోని దిగుబడిని పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గంగమల్లు, రైతులు పాల్గొన్నారు

# బండ పోసాన్పల్లిలో పౌర హక్కుల దినోత్సవం




**వెల్దుర్తి అక్టోబర్ 30 (సిరి న్యూస్) :** యెల్దుర్తి మండలంలోని బండపోసనపల్లి గ్రామంలో ఎస్.సి కమ్యూనిటీ హాల్‌లో "సివిల్ రైట్స్ డే" (పౌర హక్కుల దినోత్సవం) కార్యక్రమాన్ని యెల్దుర్తి ఎస్ఐ రాజు తన సిబ్బంది,రెవెన్యూ అధికారులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు పౌర హక్కుల ప్రాముఖ్యత, రాజ్యాంగం ద్వారా లభించే సమానత్వం, స్వేచ్ఛ, వివక్ష రహిత హక్కులపై అవగాహన కల్పించారు. రెవెన్యూ అధికారులు, పోలీసు సిబ్బంది సంయుక్తంగా ప్రభుత్వ విభాగాల పాత్రను, ముఖ్యంగా అనుసూచిత జాతులు మరియు బలహీన వర్గాల హక్కులను కాపాడడంలో తీసుకుంటున్న చర్యలను వివరించారు. గ్రామస్తులు తమ పౌర హక్కులు ఉల్లంఘించబడిన సందర్భాల్లో వెంటనే పోలీసు లేదా రెవెన్యూ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో చట్టపరమైన అవగాహన, పరస్పర గౌరవం, సామరస్య వాతావరణం పెంపొందించడం జరుగుతుందని ఎస్ఐ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ రెవెన్యూ సిబ్బంది అలాగే గ్రామస్తులు పాల్గొన్నారు.

# శతాధిక వృద్ధురాలు మృతి



**చేగుంట అక్టోబర్ 30 (సిరి న్యూస్) :** చేగుంటకు చెందిన మురాడి నర్సమ్మ 1920 లో జన్మించారు.మొట్టమొదటి ఎన్నికల నుండి చివరి ఎంపీ ఎలక్షన్ వరకు అన్ని ఎన్నికలలో ఓటు వేసింది. తను 90 సంవత్సరాల వయస్సు వరకు పొలం పనులు చేసింది.మూడు నెలల ముందు వరకు కూడా తన పనులు తానే చేసుకుంది.నర్సమ్మ భర్త మురాడి సాయిలు చేగుంటకు రెండవ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికై మరణించే వరకు గ్రామానికి సేవ చేశాడు.సర్పంచ్ కాకముందు చేగుంటకు ఉపసర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికై దాదాపు 26 సంవత్సరాలు సేవచేశారు.వీరి కుమారుడు మురాడి ముత్యాలు చేగుంట పిఏసిఎస్ ఛైర్మెన్ గా పనిచేశాడు.నర్సమ్మకు ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు.కుమారుడు,మొదటి కుమార్తె చనిపోగా ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.



# రైతులను నీట ముంచిన మొంథా

- తడిసి ముద్దైన ధాన్యం, నేల వాలిన వరిచేలు
- ఆరుగాలం కష్టం నీటిపాలు
- మూడు రోజులుగా వర్షంలోనే ధాన్యం
- చేతినిండా కోతలు అడ్డంకిగా వానలు
- ధాన్యం కళ్ళలలో నిలిచిపోవడంతో అదనపు ఖర్చులు
- ధాన్యం మొలకలు వస్తాయని రైతుల ఆవేదన
- ఉప్పునీరు చల్లాలన్న వ్యవసాయ అధికారులు
- ప్రభుత్వమే ఆదుకోవాలని రైతుల వేడుకోలు





**కౌడిపల్లి అక్టోబర్ 30 (సిరి న్యూస్) :** ఆరు కాలం కష్టించే రైతన్నకు అడుగడుగున కష్టాలు ఎదురవు తాయి ఈ వానకాలం పంటలు వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా వచ్చాయని ఆనందం ఎంతోసేపు నిలవలేకపోయింది మెంథా తుఫాను రూపంలో రైతన్నను ఉక్కిరిబిక్కిరి చేస్తుంది ఇప్పటివ రకు కోసిన పంట ధాన్యం నీటిపాలు కాగా మిగిలిన వరి చేలన్నీ గాలివానకు నేల వాలుతున్నాయి. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు బుధవారం అర్ధరాత్రి ఒక్కసారిగా గాలి తో కూడిన వానతో రావడంతో కళ్ళలలో ఆరబోసిన ధాన్యం నీట మునిగింది దీంతో రైతులు లబోదిబోమంటున్నారు కౌడిపల్లి మండల వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలలో ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దవగా కోతకు వచ్చిన వరిచేలు గాలివానకు నేలకు వాడడంతో ధాన్యం మొలుకలు రావడంతో పాటు దిగుబడి తగ్గుతుందని రైతులు వాపోయారు. గురువారం కాస్త పొడి వాతావ రణం కావడంతో రైతులు ధాన్యాన్ని ఆరబోధమంటే కల్లాలు మొత్తం బురదమయం గా మారాయి. కొంతమంది రైతులు తడిసిన ధాన్యాన్ని ట్రాక్టర్ ద్వారా వేరే అనువైన చోటకి తరలించారు.. దీంతో ట్రాక్టర్ కిరాయి కూలీల అదనపు ఖర్చు భారమవుతున్నాయని పలువురు రైతులు వాపోయారు. గత మూడు రోజులుగా కల్లాలలో కప్పి ఉన్న ధాన్యం మొలకలు వస్తాయని రైతులు ఆందోళన చెందుతున్నారు పెట్టిన పెట్టుబడి అయినా చేతికి వస్తుందని జంకుతున్నారు..

### ఆరబోసిన ధాన్యంపై ఉప్పునీరు చల్లండి వ్యవసాయ అధికారులు సూచన

కళ్ళలలో ఆరబోసిన ధాన్యం వర్షదాటికి మొలకలు రాకుండా ఉండాలంటే నీటిలో ఉప్పు కలిపి వరి ధాన్యంపై చల్లాలని వ్యవసాయ అధికారులు రైతులకు సూచించారు.. దీంతో కొంతమంది రైతులు ఉప్పునీ టిని ధాన్యంపై చల్లుతున్నారు

### ప్రభుత్వం ఆదుకోవాలి

**రైతు గాదే నాగరాజు పాంపల్లి**



రైతులను ప్రభుత్వ ఆదుకోవాలని తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లుకు తరలించాలని రైతు గాదె నాగరాజు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశాడు . రోజులు గడిచే కొద్దీ దాన్యం మొలకలు వస్తున్నాయని ధాన్యం రవాణా ఖర్చులు, టాపర్లకిరాయి భారంగా మారుతుందని పెట్టుబడిన అయిన వస్తుందాని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతులను ఆదుకోవా లని విజ్ఞప్తి చేశాడు.

# మొంథా తుపాన్‌తో రైతులకు నష్టాలు

- వర్షాలకు మొలకెత్తిన వరి ధాన్యం
- తీవ్ర ఆందోళన చెందుతున్న రైతులు



**నర్సాపూర్ అక్టోబర్ 30 (సిరి న్యూస్) :** మొంథా తుఫాన్ కారణంగా రాష్ట్రం లో కురుస్తున్న వర్షాలకు వరి ధాన్యం తడిసి ముద్దవుతున్నాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నర్సాపూర్ మండలం చిన్న చింతకుంట పెద్ద చింతకుంట గ్రామలతో పాటు వివిధ గ్రామాలలో వరి ధాన్యం తడిసిపోవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. చింతకుంట గ్రామానికి చెందిన ఒక రైతు వర్షాలకు తడిసిన వరి ధాన్యం మొలకెత్తడం చూసి కంటతడి పెట్టారు కొనుగోలు కేంద్రాలలో లేదా కల్లాల్లో ఉంచిన ధాన్యం వర్షానికి తడిసిపోయి రైతులు తమ పంటను కాపాడు కోవడానికి నానా అవస్తలు పడుతున్నారు ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.వర్షాలకు వరి ధాన్యం తడిసిపో వడంతో బరువు తగ్గిపోవడం,మొలకెత్తడం, ఫంగల్ ఇన్ఫెక్షన్ వంటి సమస్యలు వస్తున్నాయి అని కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తూకం ఆలస్యం అవ్వడం వల్ల, రైతులు ఆరునెలల కష్టపడి పండించిన పంట వర్షాలకు మొలకెత్తడంతో నష్టపోతున్నాము అని రైతులు ఆవేదన చెందుతున్నారు. రాష్ట్రంలో కురిసిన వర్షాలకు పంటలు, వరి ధాన్యం తడిసిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలంగాణ రైతు రక్షణ సమితి అధ్యక్షులు యాదగౌడ్ ముఖ్య సలహా దారు చంద్రశేఖర్ అన్నారు వారు మాట్లాడుతూ తుఫానుతో పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని వరి ధాన్యం పూర్తిగా తడిసిపోవడంతో రైతులకు నష్టాలు వస్తున్నాయని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం పంటలకు ఫసల్ బీమా అమలు చేసి ఉంటే రైతులకు మేలు జరి గేదని అని అన్నారు వెంటనే ప్రభుత్వం పంటల బీమాను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు



